# 262.

"దావీదు సమస్తమును రక్షించెను" 1 సమూ 30:19

1. ఆనందించెదము - ప్రభు యేసునిలో
అంతయు మరలార్జించు కొంటిమి
ఆదామునుండి పోయిన దెల్లయు
అనుభవించుచున్నామిప్పుడు

పల్లవి:నష్టమునంతటిని మరల మా యేసునిలో ఆర్జించితిమి
ఎల్లప్పుడు జీవితమంతయు హల్లెలూయ పాడెదము

2. దావీదువలె అంత నష్టపడితిమి దుఃఖపడి బహుగా ఏడ్చితిమి
దావీదువలె ప్రభుని వెదకగ తిరిగి ఆర్జించుకొంటిమి॥న॥

3. పూర్వమునైక్యములేక పోయెను పేదలమైయుంటిమి అపుడు
మనలను ఖాళీ చేసికొనగా మరల నొందితిమి పూర్ణత ॥న॥

4. మొదటి ప్రేమను కోల్పోతిమిల వ్యర్థమైనట్టి ప్రేమ నొందితిమి
పొందితిమి యేసు ప్రభువులో నిండుగను దైవప్రేమను ॥న॥

5. దేవుని కల్గియుండకుంటిమి దైవ సమాధాన మొందకుంటిమి
పాపములలో మరణించియుంటిమి పరమజీవమొందితిమి ॥న॥

6. నిరీక్షణయేమి లేక యుంటిమి
నరకమున కర్హులమై యుంటిమి
ఘనుడగు యేసు నంగీకరింపగా నన్నును విమోచించెను ॥న॥

7. పాపము వలనెంతో నష్టపోతిమి
ప్రభులో సకలము సంపాదించితిమి
శాపమునందు చుట్టబడితిమి సర్వమొందెదము మరల ॥న॥